sahanamvande.com

సహనం వందే

epaper.sahanamvande.com

హైదరాబాద్ | 25-09-2026 శుక్రవారం | సంపుటి-02 సంచిక : 157 EDITOR: ROHINI



టీఎన్ శేషన్... నేతల గుండెల్లో గన్

1994 నాటి కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్

నేడు కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. ఆయన తీరును మరో ఇద్దరు కమిషనర్లు వ్యతిరేకించడంపై దేశవ్యాప్తంగా దుమారం చెలరేగుతుంది. ఆయన రాజీనామా కోరుతూ కాంగ్రెస్ పార్టీతో సహా ప్రతిపక్షాలన్నీ ఏకమవుతున్నాయి. సర్ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్లు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో 1994లో పనిచేసిన నాటి ప్రధాన ఎన్నికల కమిషనర్ గురించి చెప్పుకోవడం సందర్భోచితం.

- సహనం వందే, హైదరాబాద్

- ఎన్నికల రూపురేఖలను మార్చేసిన ధైర్యశాలి
- ప్రధాని, ముఖ్యమంత్రులకు సింహ స్వప్నం
- ఓటరు గుర్తింపు కార్డులకు శ్రీకారం చుట్టారు
- వ్యవస్థను శాసించిన అసాధారణ ప్రయాణం

ఒక ప్రభుత్వ ఉద్యోగి రాజకీయ నాయకుల గుండెల్లో భయం పుట్టించడం ఎప్పుడైనా చూశారా? ఒక సాధారణ ఐఏఎస్ అధికారి ఏకంగా దేశ ప్రధానికే సవాళ్లు విసరడం ఎప్పుడైనా విన్నారా? సరిగ్గా ముప్పై ఏళ్ల క్రితం భారత రాజకీయాల్లోనూ, మీడియాలోనూ కేవలం ఒక్కడి పేరు మార్మోగిపోయింది. ఆయనే కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ టీఎన్ శేషన్. ఆయన ఏం మాట్లాడినా, ఏ చిన్న నిర్ణయం తీసుకున్నా అది దేశవ్యాప్తంగా సంచలనం అయ్యేది. ఆయన తుమ్మినా సరే అది వార్తగా మారే స్థాయికి తన వ్యక్తిత్వాన్ని తీసుకెళ్లారు. మరి ఒక బ్యూరోక్రాట్ అంతలా ఎలా పాపులర్ అయ్యారు? అసలు ఆయన పట్ల ప్రజలు ఎందుకు అంతగా ఆకర్షితులయ్యారు?

రాజకీయ నాయకులకు సింహ స్వప్నం

టీఎన్ శేషన్ వ్యక్తిత్వం ఎంత బలంగా ఉండేదో మనకు స్పష్టంగా అర్థమవుతుంది. ఆయన కేవలం ఒక ప్రభుత్వ అధికారిలా కాకుండా ప్రజల మదిలో చెరగని ముద్ర వేసిన ఒక లెజెండరీ ఫిగర్‌గా నిలిచారు. ఎన్నికల కమిషన్ అంటే ఏదో నామమాత్రం గా నడిచే వ్యవస్థ కాదని, అది దేశ రాజకీయ దిశను మార్చగల శక్తివంతమైన ఆయుధమని నిరూపించారు. రాజకీయ నాయకులు కూడా ఆయన పేరు వింటేనే హడలిపోయేలా తన రూలింగ్‌ను అమలు చేశారు.

ఓటరు గుర్తింపు కార్డులపై దుమారం...

ఎన్నికల్లో దొంగ ఓట్లను అరికట్టడానికి ఆయన ప్రవేశపెట్టిన ఓటరు గుర్తింపు కార్డుల విధానం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిం ది. అప్పట్లో ఈ నిర్ణయాన్ని చాలా మంది వ్యతిరేకించినా ఆయన వెనకడుగు వేయలేదు. రాజకీయ పార్టీల బెదిరింపులకు భయపడకుం డా నిబంధనలకు విరుద్ధంగా ఎవరు ప్రవర్తిం చినా సరే వారిపై వేటు వేయడానికి ఏమాత్రం వెనుకాడలేదు. ఎంచుకున్న మార్గంలో ఎంతటివారైనా సమానులే అనే నిబంధనను పక్కాగా అమలు చేసి చూపించారు.

ప్రజా నాయకుడిగా గుర్తింపు...

శేషన్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలంటే, ఆయన రొటీన్ క్షణాలను కూడా హెడ్‌లైన్లుగా మార్చగల అద్భుతమైన నైపుణ్యం కలిగి ఉండేవారు. ఆయన ఏ చిన్న నిర్ణయం తీసుకున్నా అది మరుసటి రోజు ప్రధాన వార్తగా ప్రచురితం అయ్యేది. దీనివల్ల ఆయన పబ్లిక్ ఇమేజ్ ఒక సాధారణ బ్యూరోక్రాట్ స్థాయిని దాటి ప్రజా నాయకుడిగా మారిపోయింది. మీడియా కూడా ఆయన ప్రతి కదలికను అత్యంత ఆసక్తిగా ఫాలో అయ్యేది. ప్రజలు ఆయన స్టైల్‌కు, చూపిన తెగువకు పూర్తిగా ఫిదా అయిపోయారు.

పోస్టర్లు, వాల్ రైటింగ్స్ లకు చెక్

ఎన్నికల నియమావళిని అత్యంత కఠినంగా అమలు చేసి అప్పటివరకు రాజకీయ నాయకులు పాల్పడుతున్న అక్రమాలకు పెద్ద బ్రేక్ వేశారు. పోస్టర్లు, వాల్ రైటింగ్స్, లౌడ్‌స్పీకర్ల వినియోగంపై ఆయన విధించిన ఆంక్షలు ఎన్నికల ప్రచార శైలినే పూర్తిగా మార్చేశాయి. ఎన్నికల ఖర్చును కంట్రోల్ చేయడానికి ఆయన చేసిన ప్రయత్నాలు విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాయి.

పదవికే కొత్త అర్థం...

టీఎన్ శేషన్ కేవలం ఒక పదవిని నిర్వహించలేదు, ఆ పదవికే వన్నె తెచ్చారు. ఆయన అంత పేరు తెచ్చుకోవడానికి ప్రధాన కారణం ఆయన నిజాయితీ, రాజీపడని తత్వం. రాజకీయ నాయకుల బెదిరింపులకు లేదా ఒత్తిళ్లకు ఎక్కడా తలవంచలేదు. రాజ్యాంగం తనకు కట్టబెట్టిన అధికారాలను పూర్తి స్థాయిలో ఉపయోగించి ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత పటిష్టం చేశారు. అందుకే ఆయనను చూసి రాజకీయ నాయకులు భయపడేవారే తప్ప, ఎవరూ ఏమీ చేయలేకపోయారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే అంతే...

ఆయన హయాంలో ఎన్నికలు అంటే అత్యంత ప్రశాంతంగా, నిబద్ధతతో జరిగే ప్రక్రియగా మారిపోయాయి. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని తన చేతల ద్వారా నిరూపించారు. కేంద్ర మంత్రులు లేదా రాష్ట్ర ముఖ్యమంత్రులు అయినప్పటికీ ఎన్నికల నిబంధనల ముందు అందరూ సమానులే అని చాటిచెప్పారు. ఆయన చూపిన ఈ తెగువ కారణంగానే భారతీయ ఎన్నికల వ్యవస్థ ప్రపంచ

టీఎన్ శేషన్

దేశాల దృష్టిని కూడా ఆకర్షించగలిగింది. ఈ శైలికి ప్రజల నుంచి అపారమైన మద్దతు లభించింది. ఒక ప్రభుత్వ అధికారికి ప్రజల నుంచి ఇంతటి స్థాయి ఆరాధన దక్కడం భారతీయ చరిత్రలో నిజంగా అరుదైన పరిణామం.

వ్యవస్థ మారాలంటే అలాగే ఉండాలి...

వ్యవస్థ మారాలంటే ఎవరికో ఒకరికి తెగువ ఉండాలని, ఆ తెగువకు రూపమే టీఎన్ శేషన్ అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఆయన చేసిన సంస్కరణలు తర్వాత వచ్చిన ఎలెక్షన్ కమిషనర్లకు కూడా ఒక రోడ్‌మ్యాప్‌గా నిలిచాయి. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత ఎంత ముఖ్యమో తన పదవీకాలం ద్వారా నిరూపించి చూపించారు. ఆయన చూపిన దారిలో నడవడానికి ఎంతో మంది అధికారులు ప్రయత్నించినప్పటికీ, శేషన్ స్థాయికి వెళ్లడం ఎవరికీ సాధ్యం కాలేదు. అందుకే ఆయన పేరు ఎప్పటికీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. వ్యవస్థ ఎంత బలహీనంగా ఉన్నా, దాన్ని నడిపించే నాయకుడికి గట్టి మనసు ఉంటే ఎలాంటి అద్భుతాలు సృష్టించవచ్చో టీఎన్ శేషన్ నిరూపించారు.

ప్యారడైజ్‌లో కేసీఆరే హీరోనా?

సినిమా రేవంత్‌ది... హీరో బీఆర్ఎస్ అధినేత

టికెట్ రేట్లు పెంచుకోవడానికి పర్మిషన్ ఇస్తే... తీరా అందులో ప్రత్యర్థినే హీరోగా చూపిస్తే ఎలా ఉంటుంది? సరిగ్గా ఇప్పుడు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి అలాంటి పరిస్థితే ఎదురైంది! నాని లేటెస్ట్ మూవీ 'ది ప్యారడైజ్' చూసిన వాళ్లంతా ఇప్పుడు కథ కంటే, అందులోని ఒక క్యారెక్టర్ గురించే గట్టిగా మాట్లాడుకుంటున్నారు. కాంగ్రెస్ హయాంలో వచ్చిన చిత్రంలో మాజీ సీఎం కేసీఆర్‌ని హీరోగా ఎలివేట్ చేశారంటూ సోషల్ మీడియాలో సెటైర్ల వర్షం కురుస్తోంది. అసలు ఏం జరిగింది? రేవంత్ రెడ్డిపై నెటిజన్లు ఎందుకు ట్రోలింగ్ మొదలుపెట్టారో చూద్దాం! - సహనం వందే, హైదరాబాద్

- తెలంగాణ రాజకీయాల్లో వేడెక్కిన వివాదం
- సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయంపై నెటిజన్ల సెటైర్లు

నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో గతంలో వచ్చిన 'దసరా' ఎంతటి సంచలన విజయం సాధించిందో తెలిసిందే. అదే కాంబోలో వచ్చిన సెకండ్ మూవీ 'ది ప్యారడైజ్' మీద ట్రేడ్ వర్గాల్లో, ఆడియన్స్‌లో ఊహించని రేంజ్‌లో అంచనాలు ఏర్పడ్డాయి. భారీ బడ్జెట్, టాప్ కాస్టింగ్‌తో తెరకెక్కిన ఈ చిత్రం ఈనెల 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి వచ్చింది. అయితే టాక్ ఎలా ఉన్నా, పొలిటికల్ సర్కిల్స్‌లో మాత్రం ఇది హాట్ టాపిక్‌గా మారింది.

కేసీఆర్ పాత్రను పోలిన 'శంకరన్న'

ఒక సినిమాలో పొలిటికల్ పర్సనాలిటీ పాత్రను సృష్టించడం కత్తి మీద సాములాంటి వ్యవహారం. కానీ శ్రీకాంత్ ఓదెల 1980-85 బ్యాక్‌డ్రాప్‌లో తెలంగాణ జాగీర్ జమానా కథతో ఈ చిత్రాన్ని మలిచాడు. సికింద్రాబాద్ బోయిగూడ ప్యారడైజ్ ప్రాంతంలో ఒక సామాన్య తెగ ఉనికి కోసం చేసిన పోరాటమే దీని ముఖ్య ఉద్దేశం. అయితే ఈ కథలో భాగంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పాత్రను పోలిన 'శంకరన్న' క్యారెక్టర్‌ను డిజైన్ చేశారు.

శంకరన్న పాత్రలో ప్రియదర్శి...

శంకరన్న పాత్రను నటుడు ప్రియదర్శి పోషించగా, అందులో కేసీఆర్ శైలిని యాజిటీజ్‌గా దించేశారు.ఆయన మాట్లాడే తీరు,వ్యవహార శైలి, తెలంగాణ సాధనకు ముందు ఇచ్చిన వాగ్దానాలను ప్రియదర్శితో చెప్పించి ఆ క్యారెక్టర్‌ను ఎంతో శక్తివంతంగా తీర్చిదిద్దారు. కేవలం కొద్దిసేపు మాత్రమే స్క్రీన్ మీద కనిపించినా, ప్రేక్షకులకు ఊహించని రేంజ్‌లో హై ఇస్తోంది. ఆడియన్స్ నుంచి కూడా విపరీతమైన రెస్పాన్స్ వస్తోంది.

రేవంత్ రెడ్డిని అవమానించారా?

ఇక రిలీజ్‌కు ముందు హీరో నాని అభ్యర్థనను అంగీకరించిన సీఎం రేవంత్ రెడ్డి, టికెట్ ధరలు పెంచుకునేందుకు అనుమతులు ఇచ్చారు. ప్రభుత్వపరంగా అంతలా సపోర్ట్ చేస్తే, సినిమాలో మాత్రం కేసీఆర్‌ని హీరోగా చూపించడం పెద్ద చర్చకు దారితీసింది. కాంగ్రెస్ పాలనలోనే ఈ సన్నివేశాలు ఉండటంతో నెటిజన్లు రేవంత్ రెడ్డిపై సెటైర్లు వేస్తున్నారు. ప్రభుత్వం పర్మిషన్లు ఇస్తే, క్రెడిట్ అంతా కేసీఆర్ అకౌంట్‌లో పడిపోయిందని సోషల్ మీడియాలో పోస్టులు దర్శనమిస్తున్నాయి.

మీడియాలో వైరల్...

తెలంగాణ ఉన్నంత వరకు కేసీఆర్ పేరును ఎవరూ చెరిపేయలేరంటూ బీఆర్ఎస్ అభిమానులు, నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. శంకరన్న పాత్ర ఫోటోలు, డైలాగ్స్ ఇప్పుడు వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో టాక్ పక్కన పెడితే పొలిటికల్ వర్గాల్లో మాత్రం పెద్ద దుమారమే రేపుతోంది. సినిమా మేకర్స్ ఒక ప్రాంత చరిత్రను, అక్కడి నాయకుల పోరాటాలను వెండితెరపై చూపించడం సహజమే అయినా... పొలిటికల్ టైమింగ్ వల్ల ఇది కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య కొత్త చర్చకు దారితీసింది.

దానం పరువు తీసిన సుప్రీంకోర్టు

పార్టీ మారడంపై క్లాస్ పీకిన న్యాయస్థానం

- హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీంకోర్టు
- ఎమ్మెల్యే పదవి కోల్పోయిన దానం నాగేందర్
- ఖైరతాబాద్ ఉపఎన్నికలకు మార్గం సుగమం

ఒకవైపు ఎమ్మెల్యే పదవి భద్రంగా ఉంచుకుంటూనే, ఇంకోవైపు ఎంపీగా పోటీ చేసి జెండా పాతేద్దామని ఆశపడితే ఏమవుతుంది? 'ఉన్నది పోయే, ఉంచుకున్నది పోయే' అనే సామెతలా మారుతుంది పరిస్థితి! ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ విషయంలో సరిగ్గా ఇదే జరిగింది. అసలు బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లి, ఆపై లోక్‌సభకు పోటీ చేసిన ఆయన కథ చివరకు ఎక్కడిదాకా వచ్చింది? అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆయనకు ఎలాంటి క్లాస్ పీకింది? ఈ మొత్తం వ్యవహారం వెనుక ఉన్న అసలు ట్విస్ట్ ఏంటో ఇప్పుడు క్లియర్‌గా విశ్లేషిద్దాం. - సహనం వందే, హైదరాబాద్

రాజకీయాల్లో ఏ క్షణంలో ఏం జరుగుతుందో చెప్పడం చాలా కష్టం. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో దానం నాగేం దర్ బీఆర్ఎస్ పార్టీ తరఫున ఖైరతాబాద్ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. అయితే మారిన రాజకీయ సమీకరణలతో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. అంతటితో ఆగకుండా 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగారు. ఎమ్మెల్యేగా ఒక పార్టీలో ఉంటూ, మరొక పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేయడం అంటే చట్టపరంగా ఎలాంటి చిక్కులు తెచ్చిపెడుతుందో ఆయన సరిగ్గా అంచనా వేయలేకపోయారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిర్యాదు...

ఈ వ్యవహారంపై పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే లు అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. అయితే తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గద్దం ప్రసాద్ కుమార్ మాత్రం దానం నాగేందర్‌పై దాఖలైన పిటిషన్లను తిరస్కరించడంతో ఈ రచ్చ తెలంగాణ హైకోర్టు వరకు వెళ్ళింది. ఈ కేసును విచారించిన తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ స్పీకర్ నిర్ణయాన్ని పక్కనబెడు తూ సంచలన తీర్పునిచ్చింది. 2024 ఏప్రిల్ 23న సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన నాటి నుంచే దానం నాగేందర్ అనర్హత అమల్లోకి వస్తుందని తేల్చి చెప్పింది. దీంతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయిన ట్లేనని, అక్కడ ఉపఎన్నికల కు మార్గం సుగమమైందని స్పష్టం చేసింది. తీర్పును నిలిపివేయాలని దానం తరఫు లాయ ర్లు కోరినప్పటికీ హైకోర్టు అసలు ఒప్పుకోలేదు.

పరువు తీసిన సుప్రీం జడ్జి...

హైకోర్టు షాక్‌తో దానం నాగేందర్ వెంటనే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కానీ అక్కడ కూడా ఆయనకు తీవ్ర నిరాశే ఎదురైంది. హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని తేల్చిచెప్తూ ఆయన పిటిషన్‌ను కొట్టివేసింది. ఇదే సమయంలో జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీ వేసిన కొన్ని వ్యాఖ్యలు కోర్టులో ఆసక్తికరంగా మారాయి. "మీకు ఎమ్మెల్యేగా ఒక సెక్యూర్ ఫిక్స్‌డ్ డిపాజిట్ ఉంది. కానీ మీరు ఎంపీగా షేర్ మార్కెట్‌లో అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి ప్రయత్నించి, చివరికి ఆ ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను కూడా కోల్పోయారు" అని చమత్కరించారు. అంతేకాకుండా "మీ కేసు ఏమైనా 'ఆయా రామ్, గయా రామ్, ఫిర్ ఆయా రామ్' లాంటిదా?" అని వ్యాఖ్యానించడంతో కోర్టు హాలులో నవ్వులు పూసాయి.

మాజీ ఎమ్మెల్యేగా మారిన దానం...

మొత్తానికి సుప్రీంకోర్టు తీర్పుతో ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యేగా దానం నాగేందర్ మిగిలిపోయారు. ఒకే సమయంలో రెండు పడవల మీద కాళ్ళు పెట్టడం వల్ల ఎలాంటి పరిస్థితులు ఎదురవుతాయో చెప్పడానికి ఈ ఘటన ఒక స్పష్టమైన ఉదాహరణ. అంతేకా కుండా రాజ్యాంగ నియమాలను తేలికగా తీసుకుంటూ పార్టీలు మారే నాయకులకు ఈ తీర్పు ఒక గట్టి హెచ్చరికలా నిలిచింది. ఇక ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఉపఎన్నికల నగారా మోగడం దాదాపు ఖాయమైంది. చట్టం పవర్ ముందు ఏ రాజకీయ సమీకర ణాలైనా తలవంచాల్సిందే అని ఈ కేసు మరోసారి ప్రూవ్ చేసింది. ఒక పదవి చేతిలో ఉంచుకుని మరో పదవి కోసం ఆశపడి చివరికి రెండూ కోల్పోవడం అంటే ఇదే.